

## తుల

చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు
**ఆదాయం: 11 వ్యయం: 5**
**రాజపూజ్యం: 2 అవమానం: 2**

**చైత్రం:** పిల్లల విషయంలో మంచి నిర్ణయాలు తీసుకుంటారు. స్నేహితులు, ఆత్మీయుల సహకారంతో పనులు నెరవేరుతాయి. కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు. కోర్టు పనులు అనుకూలిస్తాయి.

**వైశాఖం:** ప్రారంభించిన పనులు లాభదాయకంగా పూర్తవుతాయి. వృత్తి, వ్యాపారాల్లో సంతృప్తిగా ఉంటారు. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. బంధుమిత్రులను కలుసుకుంటారు. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి.

**జ్యేష్ఠం:** గ్రహస్థితి అనుకూలంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలు కలిసి వస్తాయి. వ్యాపారులు అనుకూల నిర్ణయాలతో లాభాలను పొందుతారు. ఆదాయం పెరుగుతుంది. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది.

**ఆషాఢం:** ప్రారంభంలో అనుకూలంగా ఉంటూ, చివరిలో ప్రతికూలత ఎదురవుతాయి. ఆరోగ్యంగా ఉంటారు. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణాల వల్ల పనులు నెరవేరుతాయి.

**శ్రావణం:** కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. భూములు, వాహనం మూలంగా ఖర్చులు పెరుగుతాయి. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. పలుకుబడి పెరుగుతుంది.

**భాద్రపదం:** స్థిర, చరాస్తుల ద్వారా ఆదాయం పెరుగుతుంది. శ్రమతో పనులు పూర్తవుతాయి. ఉద్యోగులకు ఆఫీసులో తోటి వారితో సమస్యలు ఏర్పడతాయి. కానీ అధికారుల ఆదరణ లభిస్తుంది.

**ఆశ్వయుజం:** గ్రహస్థితి అనుకూలంగా ఉంటుంది. ఆరోగ్యంగా ఉంటూ, ఉత్సాహంతో పనులు చేస్తారు. రావలసిన సొమ్ము చేతికి అందుతుంది. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా కొనసాగుతాయి.

**కార్తికం:** విద్యార్థులు చదువులో మంచి ఫలితాలతో సంతృప్తిగా ఉంటారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా కొనసాగుతాయి. రావలసిన డబ్బు సకాలంలో అందుతుంది. కొత్త పనులు ప్రారంభిస్తారు.

**మార్గశిరం:** ఆదాయం స్థిరంగా ఉంటుంది. వాహనం మూలంగా పనులు నెరవేరుతాయి. స్నేహితులతో అభిప్రాయ భేదాలు తలెత్తుతాయి. కుటుంబ సభ్యులతో సంతృప్తిగా ఉంటారు. పెద్దల సహకారం లభిస్తుంది.

**పుష్యం:** జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి. ఏకాగ్రతతో పనులు చేయాలి. సంయమనంతో ముందడుగు వేయాలి. వృత్తి, వ్యాపారాలు కలిసి వస్తాయి. ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మాఘం:** కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. నలుగురికి సహాయం చేస్తారు. వివాదాలకు దూరంగా ఉంటారు. స్థిర, చరాస్తుల విషయంలో ఉన్న తగాదాలు కొలిక్కి వస్తాయి. ఆత్మీయుల కలయిక సంతోషాన్నిస్తుంది.

**ఫాల్గుణం:** ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తవుతాయి. రావలసిన డబ్బు వస్తుంది. ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతారు. సమయానుకూలంగా నిర్ణయాలను తీసుకుంటారు. ఉద్యోగంలో బదిలీలు ఉంటాయి.



## వృశ్చికం

విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ
**ఆదాయం: 2 వ్యయం: 14**
**రాజపూజ్యం: 5 అవమానం: 3**

**చైత్రం:** ఆదాయం పెరుగుతుంది. ప్రయాణాలు కలిసి వస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా కొనసాగుతాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. సంయమనంతో పనులు చేస్తారు.

**వైశాఖం:** ఇంటా, బయటా సంతృప్తిగా ఉంటారు. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. పిల్లల విషయంలో ముఖ్యమైన నిర్ణయాలను తీసుకుంటారు. భూమి కొనుగోలు చేస్తారు. నలుగురికి సాయపడతారు.

**జ్యేష్ఠం:** ప్రారంభించిన పనులను సకాలంలో పూర్తి చేస్తారు. కోర్టు పనులు సానుకూలంగా ఉంటాయి. కార్య సాఫల్యం ఉంది. అధికారుల ఆదరణ లభిస్తుంది. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. ఆదాయం పెరుగుతుంది.

**ఆషాఢం:** గ్రహస్థితి అనుకూలంగా ఉంది. శుభకార్యాలు చేస్తారు. నిర్మాణ కార్యక్రమాలు చేపడతారు. ఆస్తుల విషయంలో ఉన్న తగాదాలు పరిష్కారం అవుతాయి. ఆరోగ్యంగా ఉంటారు. ఉత్సాహంతో పనులు చేస్తారు.

**శ్రావణం:** రాబడి పెరుగుతుంది. సంయమనంతో వ్యవహరిస్తారు. బంధుమిత్రులతో పనులు నెరవేరుతాయి. సంఘంలో గౌరవ మర్యాదలు లభిస్తాయి. పిల్లలతో సంతోషంగా కాలం గడుపుతారు.

**భాద్రపదం:** ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తవుతాయి. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటారు. ఉద్యోగులకు ఆఫీసులో అనుకూల వాతావరణం ఉంటుంది. పిల్లల విషయంలో మంచి నిర్ణయాలు తీసుకుంటారు.

**ఆశ్వయుజం:** నెల ప్రారంభంలో కొన్ని ప్రతికూలతలు ఉంటాయి. చివరిలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. వివాదాలకు దూరంగా ఉండటం అవసరం. సంతోషంతో, ఉత్సాహంతో పనులు చేస్తారు. భూమి కొనుగోలు చేస్తారు.

**కార్తికం:** ప్రారంభించిన పనులు నిరాటంకంగా పూర్తవుతాయి. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా కొనసాగుతాయి. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. ఆదాయం పెరుగుతుంది. కళాకారులకు కాలం కలిసి వస్తుంది.

**మార్గశిరం:** ఆదాయం పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా కొనసాగుతాయి. స్నేహితులు, బంధువులతో కార్యసాఫల్యం ఉంటుంది. వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. ఏకాగ్రతతో పనులు చేస్తారు.

**పుష్యం:** ప్రారంభించిన పనుల్లో శ్రమ అధికం అవుతుంది. అనుకోని ఖర్చులు ముందుకు వస్తాయి. ఖర్చులను నియంత్రించాల్సిన అవసరం ఉంది. ఉద్యోగులకు స్థాన చలనం ఉండవచ్చు.

**మాఘం:** సంయమనంతో పనులు చేస్తారు. మంచివారితో స్నేహం ఏర్పడుతుంది. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. పిల్లల విషయంలో ముఖ్యమైన నిర్ణయాలను తీసుకుంటారు. వాహనం కొనుగోలు చేస్తారు.

**ఫాల్గుణం:** గ్రహస్థితి అనుకూలంగా ఉంది. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. ఆర్థిక సమస్యలను అధిగమిస్తారు. వ్యాపారం లాభసాటిగా ఉంటుంది. సంయమనంతో పనులు చేస్తారు. ఉత్సాహంతో ఉంటారు.